నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నల్గొండ యాదాద్రి సూర్యాపేట
శుక్రవారం 16, మే 2025 పేజీలు - 8



రాజీవ్ యువ వికాసం...

# సిబిల్... గుబుల్

**- రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ ప్రమాణికం అంటున్న అధికారులు**




**- అధికారులకు వంత పాడుతున్న బ్యాంకర్లు**

**- అది తప్పడు ప్రచారం అంటూ ప్రభుత్వం కొట్టివేత**

**- జూన్ 2న పథకం ప్రారంభానికి సన్నాహాలు**

నల్గొండ జిల్లా బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువత కోసం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం పై గ్రామీణ యువకులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ పథకం క్రింద ఎంపికయ్యే లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం చేసేందుకు సిద్ధమయ్యింది. రూ.లక్ష నుండి రూ.4లక్షల వరకు ఆర్థిక సహాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో నిరుద్యోగ యువకులు పెద్ద ఎత్తున దరఖాస్తులు ఆన్‌లైన్ లో చేసుకున్నారు. ప్రస్తుతం లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో సమావేశాలు జరుగుతున్నాయి. లబ్ధిదారుల ఎంపికకు వారి సిబిల్ స్కోర్ ను ప్రమాణికంగా తీసుకుంటామని అధికారులు చెప్పడంతో గందర గోళం నెలకొంది. మరోవైపు సిబిల్ స్కోర్ ప్రమాణికమనేది తప్పుడు ప్రచారంగా ప్రభుత్వం పేర్కొంటుంది. యువ వికాసం కింద ఎంపికయ్యే లబ్ధిదారులకు రాయితీతో కూడిన ఆర్థిక సహాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో నిరుద్యోగ యువత ఎదురుచూస్తున్నారు. బ్యాంకర్లతో కలిసి ఈ పథకంను చేపడుతున్నారు. బ్యాంకర్ల వద్ద ప్రభుత్వం రాయితీ రుణం జమచేస్తుంది. అయితే లబ్ధిదారుల వాటాను బ్యాంకర్లు రుణంగా అందచేస్తారు. రాయితీ శాతం ఎక్కువగా ఉండడంతో రాజీవ్ యువ వికాసం కింద లబ్ధిపొందడానికి నిరుద్యోగ యువకులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్న ఈ పథకం అమలుకు పూర్తిస్థాయిలో మార్గదర్శకాలు జారీ చేయలేదు. ముందుగా లబ్ధిదారుల ఎంపికకు మండల పరిషత్ అధికారులు, బ్యాంకర్లు లబ్ధిదారులతో సమావేశమవుతున్నారు. ఈ సందర్భంగా అధికారులు చేస్తున్న ప్రకటనలు దరఖాస్తు చేసుకున్న యువతను గందరగోళానికి గురిచేస్తున్నాయి. సిబిల్ స్కోర్ ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని అధికారులు చెప్పడం గమనార్హం. సిబిల్ స్కోర్ అనేది గతంలో బ్యాంకర్ల నుంచి రుణం తీసుకునే సకాలం లో చెల్లిస్తే మంచి స్కోర్ లభిస్తుంది. రుణం చెల్లింపులో జాప్యం జరిగినా చెల్లింపులు ఆగిపోయినా అలాంటి వ్యక్తుల సిబిల్ స్కోర్ తగ్గుతుంది. సిబిల్ సరిగ్గాలేని వ్యక్తులకు బ్యాంకులు రుణాలు ఇవ్వరని ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్‌ను ప్రమాణికంగా తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. గతంలో వివిధ కార్పోరేషన్‌ల కింద రుణాలు తీసుకున్న వ్యక్తులను రాజీవ్ యువ వికాసం కింద ఎంపిక చేయరాదని నిర్ణయించింది. అటు సిబిల్ స్కోర్‌ను నిర్ధారించేందుకు... ఇటు గతంలో కార్పోరేషన్‌ల ద్వారా లబ్ధిపొందిన వారిని గుర్తించేందుకు లబ్ధిదారుల నుంచి ఆధార్ కార్డుతో పాటు పాన్ కార్డులను అధికారులు సేకరిస్తున్నారు. సిబిల్ స్కోర్ పై జరుగుతున్న ప్రచారం మాత్రం అదంతా తప్పుడు ప్రచారం అంటూ కొట్టిపారేస్తు న్నారు. లబ్ధిదారుల ఎంపికను ఏలా చేయనున్నారో వేచి చూడాల్సిందే.

# బియ్యం మారిన పక్కదారి మారలే

**– అప్పుడు రూ.7 ఇప్పుడు రూ.17**



రేషన్ దుకాణంలో బియ్యం తీసుకుంటున్న లబ్ధిదారులు (ఫైల్‌ఫోటో)

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రంలోని నిరుపేదలందరికి అందరూ తినే సాధారణ బియ్యాన్ని అందించాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానంలో భాగంగా ఏప్రిల్ నెలలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో లాంఛనంగా ప్రారంభమైన తెలంగాణ రేషన్‌కార్డు కలిగిన లబ్ధిదారులకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్ర మాన్ని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలసి సిఎం రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించిన విషయం విదితమే. గతంలో రేషన్ దుకాణాల ద్వారా తెల్లరేషన్‌కార్డు దారులకు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండగా ఎక్కువశాతం మంది ప్రజలు వాటిని ఆహారంగా తీసుకోలేక పక్కదారి పట్టుతుండటం రీసైక్లింగ్ ద్వారా అక్రమ బాటలో మళ్లీ మిల్లర్ల ద్వారా సివిల్ సప్లైకి చేరుతుండటంతో రేషన్ దందాను ఆటకట్టించి అందరూ సద్వినియోగ పరుచుకుని వాడుకునే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు తరువాత ఎన్నో కసరత్తుల అనంతరం ప్రభుత్వానికి ఆర్థిక భారం అధిమవుతున్న ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మిగతా 2లో

# ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**డిపిఓ వెంకటయ్య**



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య అధికారులకు సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలో ఉన్న షేగ్రిగేషన్ షెడ్డు వద్ద ఎంపీడీవో మునయ్య అధ్యక్షతన మిగతా 2లో

# యాదాద్రీశుని సేవలో ప్రపంచ సుందరిమణులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ఆలయ శిల్ప సంపదకు ముగ్ధులై కోలాటం పాటలకు పరవ శించి కోలాటం ఆడిన ప్రపంచ సుందరి మణులు. గురువారం 9 దేశాలకు చెందిన ప్రపంచ సుందరి పోటీ దారులు యాదాద్రి భువన గిరి జిల్లాలోని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. తెలుగువారి కట్టు, బొట్లకు ఏమాత్రం తీసుపోని విధంగా లంగా వోణీలు, చీరకట్లతో సంప్రదాయబద్ధంగా సాయంత్రం ఐదు గంటలకు ఆలయానికి చేరు కోగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆలయ అధికా రులు ప్రపంచ సుందరి మణులను సాదరంగా ఆహ్వానించారు. ప్రోటో కాల్ అతిథిగృహంలో ప్రొజెక్టర్ ద్వారా ఆలయ విశిష్టతను ఆలయ వైస్ చైర్మన్ కిషన్ రావు ప్రపంచ సుందరీ మణులకు వివరించారు. అనంతరం సుందరీ మణులను ఆలయ సందర్శనకు ఆలయంలోకి తీసుకువెళ్లారు. అఖండ దీపమండపం వద్ద ప్రపంచ సుందరిమణులు దీపారాధన చేశారు. కోలాటం, సాంప్రదాయ భజన శాస్త్రీయ నృత్యాల మధ్య తూర్పు రాజగోపురం చేరుకొని ఆలయం ఆగ్నేయ మూలలో ఫోటో షూట్‌లో పాల్గొన్నారు. తూర్పు మహాగోపురం వద్ద వేద పండితులు మిగతా 2లో

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : గుర్తుతెలియని మృతదేహం లభ్యం నాగార్జున సాగర్ కొత్త వంతెన వద్ద గుర్తుతెలియని మృతదేహం లభించినట్టు సాగర ఎస్ఐ సంపత్ తెలిపారు. ఎస్ఐకి నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి సమీపంలోని ఎడమవైపున సుమారు 40 సంవత్సరాల వయసు గలిగిన యువకుని మృతదేహం గుర్తించినట్లు స్థానికులు జరిపిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. మృతదేహం కనీసం మూడు రోజుల క్రితం నీటిలో పడినట్టుగా దాని కారణంగా గుర్తుపట్టలేని విధంగా తయారైందని ఎవరైనా గుర్తించిన వారు సాగర్ పోలీస్ స్టేషన్‌ని సంప్రదించాలని ఆయన కోరారు.

# తెలంగాణ ఉద్యమకారుల రెండో విడత పాదయాత్రను విజయవంతం చేయండి

## చెరుకు సుధాకర్



తుంగతుర్తి మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల రెండో విడత పాదయాత్రను విజయవంతం చేయండి అని ఉద్యమకారుడు చెరుకు సుధాకర్ ఉద్యమకారులను కోరారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో మారోజు వీరన్న స్థూపం నుండి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ ఉద్యమం కోసం ఎన్నో ఒడిదుడుకుల మధ్య ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపి ఎంతోమంది ప్రాణ త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణను ఈరోజు ప్రభుత్వంలో ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ఉన్నప్పటికి ఉద్యమకారులను మర్చిపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు అశువులు బాసిన ఉద్యమకారులు ఎంతోమంది విద్యార్థి అమరులు మన కళ్ల ముందు ఉద్యమాలు చేసి తెలంగాణ కోసం చేసిన పోరాట శ్రమ వృధాగా పోనివ్వ కూడదని ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఎంతోమంది ఉద్యమకారులు కేసులపాలై జైలు పాలై అప్పుల పాలైన ఉద్యమకారుడు కనీసం తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తింపు ఇవ్వాలని మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతిపత్రం ఇచ్చుకుంటూ ఈ పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంఘ సభ్యులు పలు గ్రామాల మండలాల మలిదశ ఉద్యమకారుల సంఘ సభ్యులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# బియ్యం మారిన పక్కదారి మారలే

(మొదటిపేజీ తరువాయి)

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా నిరుపేద కుటుంబాలు సంతోషంగా బియ్యాన్ని సద్వినియోగం చేసుకుంటుండగా అర్హతలేని మధ్య తరగతి, ఎగువ మధ్యతరగతి వారు మాత్రం బియ్యం వదులుకోలేక పాత పద్ధతిలో రేషన్ పక్కదారి పట్టేటట్లు ఒకప్పుడు దొడ్డు బియ్యం కిలో ఏడు రూపాయల చొప్పున రీసైక్లింగ్ చేసి దళారులకు అమ్ముతుండా నేడు మాత్రం సన్నబియ్యం పేరుతో రూ.17 ల చొప్పున విక్రయిస్తున్నారిన తెలుస్తోంది.అర్హత లేకున్నా తెల్లరేషన్‌కార్డు ద్వారా ఇతర ప్రయోజనాలు సమకూరుతాయన్న ఉద్దేశంతో అక్రమ మార్గంలో పొందిన తెల్లరేషన్‌కార్డుల ద్వారా ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అందచేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సద్వినియోగం చేసుకోకపోగా తిరిగి వేరే మార్గాల్లో ఇలా విక్రయాలు జరుపుతూ ఉండటం వలన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేషన్ బియ్యాన్ని వాడుకోకుండా విక్రయిస్తే రేషన్‌కార్డులు రద్దు పరుస్తామని ప్రభుత్వ ఆదేశాలు నీటమూటలుగానే మిగిలిపోయాయి. యథేచ్ఛగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రేషన్ పంపిణీ సన్న బియ్యం పక్కదారి పట్టడం పట్ల ప్రభుత్వ అధికారులు నిఘా ఉంచి ప్రభుత్వ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న లబ్ధిదారులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

# గుట్ట అభివృద్ధిని మరిచి సుందరీమణుల పర్యటనకు ఖర్చులా

## – స్వామివారి నిధులు తరలించడం సిగ్గు చేటు

## బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి దివ్య క్షేత్ర అభివృద్ధిని మరిచి సుందరీమణుల పర్యటనకు దేవస్థాన ఖాజానా ఖర్చు చేయడమేంటనీ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య ప్రశ్నించారు. స్వామివారి నిధులు తరలించడం సరైంది కాదన్నారు. స్వామివారి దర్శించుకునేందుకు వచ్చిన ప్రపంచ సుందరీమణులు పర్యటనకు దేవస్థాన ఖాజానా నుంచి రూ.35 లక్షల డబ్బులు డ్రా చేశారని అరోపించారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రూ 200 కోట్ల కేటాయించన తర్వాత కూడా స్వామివారి ఆదాయంలో నుంచి నిధులు కేటాయించడం పట్ల అనుమానాలకు తావిస్తున్నాయని తెలిపారు. వరంగల్ పర్యటలనలో భాగంగా తెలంగాణ ఆడపడచులతో సుందరీమణుల కాళ్ళు కడిగించడం, దుస్తులతో కాళ్ల తూడిపించడం వంటి చేష్టలు మహిళల ఆత్మగౌరవం దెబ్బతినేలా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సిగ్గులేని చర్యలుగా ఆయన అభివర్ణించారు. అధికారంలోకి వచ్చి 17 ఏళ్లు గడిచినా ఇప్పటి వరకు స్వామివారి దేవస్థాన అభివృద్ధికి రూపాయి సైతం కేటాయించకపోగా స్వామివారి ఖాజానాను దోసుకుతీనే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఆదాయానికి గండికొట్టేందుకే ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర తొలిసీఎం కేసీఆర్ రూ. 1300 కోట్లతో ఎంతో అద్భుతంగా దేవస్థానాన్ని తీర్చిదిద్దారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల బీసీ విభాగం మండలాధ్యక్షుడు కనిడే మహేందర్, బీఆర్ఎస్ నాయకులు గుణగంటి బాబురావుగౌడ్, ఎగ్గిడి కృష్ణ, సిరబోయిన నర్సింగయాదవ్, బొట్ల నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన ప్లాస్టిక్ రహిత, వర్మి కంపోస్ట్ తయారీపై మర్రిగూడ, నాంపల్లి, చింతపల్లి మండల పంచాయతీ అధికారుల, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిరోజు దినచర్యలో భాగంగా ప్లాస్టిక్ ఎక్కువగా వాడడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని దీనిని ప్రజల్లోకి పంచాయతీ కార్యదర్శులు తీసుకెళ్లాలని అన్నారు. చెత్త సేకరణలో భాగంగా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయాలని సేకరించిన చెత్తను కంపోస్టు షెడ్డులో విభజించాలని సూచించారు. కాంపోస్టు ఎరువుతో గ్రామపంచాయతీకి నిధులు సృష్టించేలా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలి అన్నారు. అక్కడున్న పంచాయతీ కార్మికులతో చెత్త పేరు చేసే విధానం వర్మి కంపోస్టు తయారు చేసే విధానంపై డిపిఓ వారికి విడమర్చి చెప్పారు. ప్రతి శుక్రవారం గ్రామంలో పారిశుద్ధ్య దినంగా నిర్వహించి వీధుల వెంట ప్లాస్టిక్ కవర్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఇంటి పనులు 100% వసూలు చేయాలని కిరాణా షాపుల వద్ద ప్లాస్టిక్ నిర్మూలన కోసం కిరాణా షాప్ యజమానులకు నోటీసు జారీ చేయాలని సూచించారు. అనంతరం పంచాయతీ కార్మికులు తమ సమస్యలను డిపిఓకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ శంకర్‌నాయక్, మండలం పంచాయతీ అధికారి రవికుమార్, నాంపల్లి మండల పంచాయతీ అధికారి ఝాన్సీ, మూడు మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

# నీటి కుంటలో పడి వ్యక్తి మృతి

కనగల్,మేజర్‌న్యూస్ః మండలంలోని పగిడిమర్రి గ్రామ శివారులోని నోములవారి కుంటలో గురువారం చేపల వేటకు వెల్లి గ్రామానికి చెందిన అబ్బిడి నాగర్జునరెడ్డి(35) అనేవ్యక్తి దుర్మరణం చెందాడు.గ్రామస్తులు తెలిపిన వివరాలీలా ఉన్నాయి.ఉదయం 9గంటల సమయంలో నాగర్జునరెడ్డి తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్ళి చెడిపోయిన బోరుమోటారును కొంత మంది సాయంతో భయటికి తీసాడు.అనంతరం గ్రామానికి చెందిన కొంత మందితో కలిసి అక్కడేఉన్న నీటి కుంటలో చేపల వెటకు వలలు పరుస్తున్న క్రమంలో తీవ్ర ఆలసటకు గురై నీటి కుంటలో మునిగాడు.పక్కనే ఉన్నవారు గమనించి అతనిని కాపాడేందుకు ప్రయత్నం చేసాడు.కాని ప్రయత్నం ఫలించలేదు.అతడు గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా వారు పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్ధలానికి పోలీసులు,తహసీల్దారు పద్మ చేరుకుని నీటిలో వెతికి చివరకు కోక్కెల సాయంతో గాలించి నాగర్జునరెడ్డి మృత దేహన్ని భయటకు తీసారు.మృత దేహంను పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ నర్సిరెడ్డి వివరించారు.

# యాదాద్రీశుని సేవలో ప్రపంచ సుందరిమణులు

(మొదటిపేజీ తరువాయి)







స్వాగతం పలుకగా త్రితల రాజగోపురం, ఆంజనేయస్వామి గుడి, ధ్వజస్తంభం ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన ప్రపంచ సుందరీమణులు.ప్రధాన ఆలయంలో పూజలు నిర్వహించి శ్రీ లక్షినరసింహాస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చి ప్రసాదంతో పాటు శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ప్రతిమ నమూనాతో సిద్ధం చేసిన జ్ఞాపిలను ప్రపంచ సుందరీమణులకు అందజేసారు. ఆలయ శిల్పకళకు ముద్దు లైన ప్రపంచ సుందరిమణులు మంత్ర ముగ్ధులై ఆలయ శిల్పకళా సంపద కనపడేలా ఫోటోలు దిగారు. కోలాటం పాటలతో యువతులు నృత్యాలు చేయగా వాటిని చూసి మైమరిచిపోయిన ప్రపంచ సుందరీమణులు కోలాట కర్రలు తీసుకుని కోలాటం పాటలకు లయబద్ధంగా కోలలు కలుపుతూ చేసిన నృత్యాలు అందరిని ఆకర్షించాయి. అనంతరం అందరిని పలకరిస్తున్నట్టుగా చేతులు ఊపుతూ చిరునవ్వులు చిందిస్తూ ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన బ్యాటరీ వాహనాలలో ఆసీనులై ప్రోటోకాల్ వసతి గృహం వరకు చేరుకుని వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ బస్సులలో తిరుగు ప్రయాణమయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం రీ సర్వే చేయాలి

## – ఉడుం కృష్ణ





మునగాల, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ఇండ్ల పథకం సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇల్లు అధికార పార్టీ నాయకులు తమకు ఇష్టం వచ్చినట్లు ఇందిరమ్మ కమిటీ పేరుతో ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కేటాయించారు. నిజమైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఉడుం  కృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మునగాల గ్రామ ప్రత్యేక అధికారి అయిన తహసీల్దార్ ఆంజనేయులుకి మెమోరాండం సమర్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇల్లా జాబితా సర్వేని, రీ సర్వే చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో కందిబండ సత్యం, ఎల్.పి.రామయ్య, రాజేష్, కుమారు, లింగయ్య, నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### కష్టం వచ్చిన నాయకుడికి ఆసరాగ నిలిచి

# మానవత్వం చాటుకున్న బీజేపీ నాయకులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన మునుగోడు మండల బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పందుల యాదయ్య ఇటీవల గుండె నొప్పి శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు.విషయం తెలుసుకున్న బిజెపి మండల ఉపాధ్యక్షుడు మరియు ఆదిత్య ట్రాన్స్‌పోర్ట్ యజమాని వీరమల్ల సురేష్ గౌడ్ గురువారం తమ వంతుగా రూ.5000/-లు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఉపసర్పంచ్ పులకరం సైదులు తమ వంతుగా రూ.1000/- రూపాయల అర్థిక సహాయాలు చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా కష్టం వచ్చిన నాయకుడికి ఆసరాగ నిలిచి మానవత్వం చాటుకున్న నాయకులను పలువురు అభినందించారు. ఆర్థిక సహాయం చేసిన బిజెపి నాయకులకు పందుల యాదయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల పార్టీ అధ్యక్షుడు పెంబల జానయ్య, జిల్లా అధికార ప్రతినిధి మాధగోని  నరేందర్, సీనియర్ నాయకులు ఖమ్మం పాటి నరసింహ, కిసాన్ మోర్చా అధ్యక్షులు కంపే దుర్గయ్య,  మండల ప్రధాన కార్యదర్శులు మోగుదాల శంభు, అక్కినపల్లి సతీష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బోలుగురి కృష్ణ, కర్నాటి శేఖర్, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శంకర్, మాదగోని స్వామి, చుక్క నరేందర్, ఇప్పర్తి బూత్ అధ్యక్షులు పులకరం కిరణ్, సోషల్ మీడియా కన్వీనర్ జుట్టు అనిల్, కట్ట శివ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలకు కనిపించని పల్లె వెలుగు బస్సులు

## – పాతకోట్ల నాగరాజు



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని కలకోవ, జగన్నాథపురం, గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు పత్రిక ప్రకటన ద్వారా గురువారం మండలకేంద్రంలో తెలియ జేశారు. ఈ సందర్భంగా పాతకోట్ల నాగరాజు మాట్లాడుతూ రెండు గ్రామాలను కలుపుతూ బస్సు సౌకర్యంకల్పించాలని, జగన్నాథపురం, కలకోవ గ్రామాల రైతులు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థినీ విద్యార్థులు, వ్యాపారస్తులు, చాలాతీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, జూన్ నెలలో కాలేజీలు, స్కూల్స్ ఉన్నందున, తక్షణమేస్పందించి గతంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి,కి విన్నవించడం జరిగిందని, ఈ రెండు గ్రామాలకు కలుపుతూ బస్సుసౌకర్యం కల్పించాలని, కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ స్పందించి, తక్షణమే కలకోవ, జగన్నాథపురం, గ్రామాలకు ఆర్టీసీ సౌకర్యం కల్పించాలని ఈసందర్భంగా వారుకోరారు.

# కే.నారాయణ, సాంబశివరావుని మర్యాదపూర్వకంగా కలిసిన కమ్యూనిస్టు కార్యకర్తలు



దామరచర్ల, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కంకణ బద్ధులై కథలాలని ప్రజల సమస్యలను నిత్యం ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చే విధంగా కార్యక్రమాలు శ్రీకారం చుట్టాలని సిపిఐ జాతీయ నేత కే.నారాయణ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట నాయకురాలు స్వతంత్ర సమరయోధురాలు హుజూర్ నగర్‌లో జరిగిన పశ్య కన్నమ్మ సంతాప సభలో  సిపిఐ జాతీయ నాయకులు కే.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ నాయకులు కే.నారాయణను రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావును దామరచర్ల సిపిఐ సహాయ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ధీరావత్ శాంత ధీరావత్ జ్యోతి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా తమ వంతు కృషి చేయాలని జాతీయ నేత నారాయణను ఎమ్మెల్యే సాంబశివరావును కోరారు.

# వడదెబ్బ తీవ్రతను నివారించడంలో ఓఆర్ఎస్ సహాయపడుతుంది

## – మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌నాయక్



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ః వడ దెబ్బ తీవ్రతను నివారించడంలో ఓఆర్ఎస్ సహాయ పడుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌నాయక్ అన్నారు.గురువారం స్థానిక రైస్‌మిల్‌లో రైస్‌మిల్ కూలీలకు వడదెబ్బపై గురించి ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలలో వేడి అధికంగా ఉన్న కారణంగా సరియైన మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోకుండా ఎండలో అధిక పనుల వలన కలిగే అధిక వేడిని శరీరం తట్టుకోలేనప్పుడు వడదెబ్బ సంభవిస్తుందన్నారు. వడదెబ్బ నివారించడానికి ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలని, అధిక వేడి వాతావరణానికి దూరంగా ఉండాలని, వడదెబ్బకు గురైనప్పుడు శరీరాన్ని వేగంగా చల్లబరిచే ప్రయత్నం చేయాలని, ఫ్యాన్ గాలి తగలనీయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్‌ను లీటర్ నీళ్లలో కలిపి త్రాగాలన్నారు. ఎండలో ఎక్కువగా తిరగరాద న్నారు. వేసవి కాలంలో వదులైన నూలు దుస్తులు ధరించాలని, అధిక శరీర  ఉష్ణోగ్రత, తలనొప్పి, వికారం, వాంతులను, వడదెబ్బ లక్షణాలు కనబడినట్లయితే వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌వో పద్మ, హెల్త్ అసిస్టెంట్స్ ఇందిరాల రామకృష్ణ,లలిత, ఆశా కార్యకర్తలు సుశీల,జ్యోతి,హేమలత పాల్గొన్నారు.

# తెదేపా పునర్‌వైభవానికి కృషి చేస్తా



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలో తెలుగు దేశం పార్టీ అభివృద్ధికై పునర్ వైభవానికి కృషి చేస్తానని టిడిపి మండల అధ్యక్షులు కీసర నాగయ్య అన్నారు. శుక్రవారం తెదేపా మండల కమిటీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ పరిశీలకులు అమరారపు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో టిడిపి మండల కమిటీ అధ్యక్షుడిగా కీసర నాగయ్య, ప్రధాన కార్యదర్శిగా పోలగాని సురేష్‌గౌడ్‌లను నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నాగయ్య మాట్లాడుతూ త్వరలో జరగనున్న సర్పంచ్,ఎంపిటిసి,జడ్‌పిటిసి స్థానాలకు మండలంలోని అన్ని గ్రామాల్లో పోటీకి  సమాయత్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెదేపాకు తెలంగాణలో అన్ని స్థానాల్లో బలమైన కేడర్ ఉందని, తెలంగాణలో అభివృద్ధి కేవలం చంద్రబాబునాయుడు సిఎంగా ఉన్న కాలంలో జరిగిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ది ప్రధాత స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి జిల్లాకు చేసిన మరువలేనివన్నారు.టిడిపి మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు తెదేపా అధిష్టానానికి మండలంలోని తెదేపా కార్యకర్తలకు, నందమూరి,నారా అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నాటి జ్ఞాపకాలు... నేటి పలకరింపులు

## – 25 సంవత్సరాల తరువాత పదవతరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి  పూర్వవిద్యార్థులు 25 సంవత్సరాల తరువాత గురువారం తమ పాఠశాలలో కలుసుకుని పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి  జ్ఞాపకాలను తోటి స్నేహితులతో అనుభవాలు గుర్తు చేసుకుని అప్యాయంగా పలకరించుకున్నారు. నాటి గురువులు సలీం, వెంకట నారాయణ, ఏడుకొండలు, చిన్నప్ప,వెంకట్‌రెడ్డిలు శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించారు.అనంతరం పూర్వ విద్యార్థులు ప్రత్యేక నృత్యాలు, ఆటపాటలు, క్విజ్, అంత్యాక్షరీలతో వంటి పోటీలతో కోలహాలంగా మారింది. చివరగా సాయంత్రం ఇండ్లకు వెళ్లేటప్పుడు అలనాటి జ్ఞాపకాలు ఇంకా మిగిలిపోయి ఉన్నాయని ఒక్కరోజు సరిపోలేదని మళ్లీ ఒకరోజు కలుద్దామని నిర్ణయం తీసుకుని పాఠశాల నుంచి బయటకు వెళ్లారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పల్లేటి నాగార్జున, గణేష్, నాగేశ్వర్‌రావు, వీరబాబు, సైదులు, రాధిక,పద్మ, శ్రీలక్ష్మి, భవాని, లక్ష్మి, పుష్పలత, హైమావతి, చంద్రకళ, విజయ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి ఒకరు మృతి

కనగల్,మేజర్‌న్యూస్ః మండలంలోని రాంచంద్రాపురం గ్రామంలో ఈనెల 4న పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి ఒడిగట్టిన వల్కి లింగయ్య(50) చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు.లింగయ్య కొంత కాలంగా మానసీక అనారోగ్యం కారణలతో ఇబ్బందులు పడుతున్నాడని ఈ క్రమంలో పురుగుల మందు తాగడని మృతుని భార్య సైదమ్మ పోలీసులకు పీర్యాదు చేసింది.ఆమే పీర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎచ్‌సీ సైదులు తెలిపారు.

# నైట్ హాల్ట్ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎంపీ



చిట్యాల, మేజర్‌న్యూస్ : వెలిమినేడు నుంచి హైదరాబాద్ వెళ్లే నైట్ హాల్ట్ బస్సు సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆయన నైట్ హాల్ట్ బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పనుల రీత్యా గ్రామం నుండి హైదరాబాద్‌కు వెళ్లే గ్రామ ప్రజలు బస్సు సేవలను వినియోగించుకోవాలన్నారు. గ్రామం నుండి దిల్ సుఖ్ నగర్ వరకు నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని అడిగిన వెంటనే స్పందించి బస్సు సర్వీసును పునరుద్ధరించిన ఆర్టీసీ మేనేజ్‌మెంట్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వ హాయంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ, నాయకులు మారగోని ఆంజనేయులు, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, వీరేశం, కాటం సత్తయ్య పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ జన్మదిన వేడుకలు



భువనగిరి, మేజర్ న్యూస్ : మాజీ మున్సిపల్ చైర్మన్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్రె జహంగీర్ జన్మదిన వేడుకలు భువనగిరి మున్సిపల్ పట్టణ వ్యాప్తంగా అట్టహాసంగా అంగ రంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ నివాసం వద్దకు చేరుకున్న పార్టీ శ్రేణులు బారులు తీరారు. సన్మానాలతో కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ భువనగిరి మున్సిపల్ పట్టణంలోని తన నివాసం వద్ద తన కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి పట్టణంలోని పలు వార్డులలో పయనమయ్యారు. భువనగిరి మున్సిపల్ పట్టణంలోని వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన వివేర హోటల్ లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అండెం సంజీవరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొని పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భువనగిరి పట్టణంలోని 8వ వార్డు తోపాటు, వార్డు వార్డున మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకల కేకులను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కట్ చేసి ప్రజలకు కార్యకర్తలకు పంచిపెట్టారు. గతంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌గా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టి నప్పటి నుండి ఇప్పటికి కూడా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ క్రేజ్ తగ్గలేదని పలువురు చర్చించుకోవడం ఆయనకు ప్రజల్లో ఉన్న పట్టును ఏపాటిదో తెలియజేస్తుంది. ఆయా కార్యక్రమాల్లో పోత్నాక్ ప్రమోద్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, ఎనగండ్ల సుధాకర్, ముత్యాల మనోజ్ యాదవ్, బర్రె నరేష్ బింగి నరేష్, సయ్యద్ ముల్తానిషా, గ్యాస్ చిన్న, దాకూరి ప్రకాష్, పిట్టల బాలరాజ్, మాజీ కౌన్సిలర్లు యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, దళిత నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

***సాయిబాబా దేవాలయంలో అల్పాహారం***

భువనగిరి మున్సిపల్ పట్టణ వాస్తవ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్రె జహంగీర్ పుట్టినరోజు సందర్భంగా సాయిబాబా దేవాలయంలో భక్తుల మధ్య తన కుటుంబ సభ్యులతో కలిసి తన పుట్టినరోజు జరుపుకొని భక్తులకు బాటసారులకు అల్పాహారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### స్వర్ణగిరిలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి

# కర్పూర మంగళహారతుల సమర్పణ



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం. స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు అని తెలిపారు.ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది అని అన్నారు.అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని,లడ్డు,వడ,తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేశారు.వేదమంత్రోచ్చారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచ్చిత స్వర్ణభరణాలతో పరిమళభరిత పుష్పమాలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కనుల పండుగ తిలకించారు.

# మహాలక్ష్మి ధర్మశాల కమిటీ చైర్మన్‌గా మంచికంటి కృష్ణమూర్తి

### - ధర్మశాల అభివృద్ధికి కృషి చేస్తా
### - మంచుకంటి కృష్ణమూర్తి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని మహాలక్ష్మి ధర్మశాల కమిటీని ఇండోమెంట్ ఎస్ఐ లక్ష్మి మంచూకంటి కృష్ణమూర్తిచే ప్రమాణ స్వీకారం చేయించినారు. ఈ సందర్బంగా వారు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కమిటీ సభ్యులుగా బేలీదే ఆనంద్, జాలూరు కృష్ణ మూర్తి,కుకడపు సంతోష్ కుమార్, రంగా పద్మావతిలను కూడ ప్రమాణ స్వీకరించరు. ఈ సందర్బంగా మాట్లాడుతు ధర్మ శాల అభివృద్ధికి కృషి చేస్తా అని హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ,పొత్నాక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, కృష్ణ యాదవ్,కైరం కొండ వెంకటేష్, పడిగేలా ప్రదీప్, కొత్త నర్సింహా స్వామి, దిద్దికడి నర్సింగ్ రావు, రచ్చమల్ల రమేష్, బాలేశ్వర్, గోవర్ధన చారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని, సుంకిశాల గ్రామానికి చెందిన ఏనుగు శంకర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 24 వేల రూపాయల చెక్కును గురువారం సుంకిశాల గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితులకు ఆసరా అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ,జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ మత్స్యగిరిగుట్ట డైరెక్టర్ ఈ తాప రాములు గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరస్వామి మాజీ సర్పంచ్ మొగిలి పాక నరసింహ వింజమూరు రమేష్ బాలకృష్ణ బాల నరసింహ సత్యనారాయణ గౌడ్ మల్లేష్ గౌడ్, జమ్మయ్య ముత్యాలు కే వెంకటేశం కే.జంగయ్య ఈర్లపల్లి రాములు దేశపాక సుదర్శన్,డాక్టర్ నరేష్, ఈర్లపల్లి మధు, పుల్లయ్య శంకరయ్య రామకృష్ణ శంకరయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి రచ్చ శ్రీనివాస్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తున్న వేసవి కాల శిక్షణ శిబిరాన్ని విద్యార్థిని విద్యార్థులు పాల్గొని క్రీడలపై మక్కువ పెంచుకోవాలని అంతేకాకుండా క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని రచ్చ శ్రీనివాస్ అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్న వారికి ప్రభుత్వం సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందని విద్యార్థిని విద్యార్థులు క్రీడలు బాగా నేర్చుకోవాలని ఆయన తెలిపారు అదేవిధంగా మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం వెంకటరమణ కిరాణం యజమాని రచ్చ శ్రీనివాస్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్ అసోసి యేషన్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులు నాగేల్లి వలి పోలపాక బిక్షపతి ఉపాధ్యక్షులు మైసొల్ల శ్రీకాంత్ ఎడవెల్లి అనిల్ వ్యాయామ ఉపాధ్యాయులు గంధమల్ల స్వామి రాజ్ ఉపాధ్యాయులు లింగయ్య సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ పోలే పాక సాయికుమార్ దినేష్ మత్సగిరి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా రవాణా శాఖ అధికారి ఆనంద్ శ్యామ్ ప్రసాద్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆటో డ్రైవర్లు తమ వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉన్నపుడే ఆటోలను నడిపి ప్రభుత్వ నియమ నిభందలను పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఆనంద్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి ఎగురుగా స్వర్ణగిరి రూట్ ఆటో యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆటోస్టాండ్ వద్ద ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా రవాణా శాఖ అధికారి ఆనంద్ శ్యామ్ ప్రసాద్, ఏ.ఎం.వి.ఐ శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారిని ఏఐటీయూసీ నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు వేసవి కాలంలో తగు జాగ్రత్తలను పాటిస్తూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వారు సూచించారు. ఎండకాలంలో స్వర్ణగిరి, ఎల్లమ్మ గుడికి వచ్చే భక్తుల దాహం తీర్చడానికి ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు కొనియాడారు. ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, ఆటో డ్రైవర్లు చింతల మల్లేష్, మర్రిపల్లి జహంగీర్, బొమ్మరపు రామకృష్ణ, షరీఫ్, సుధ మోహన్ రెడ్డి, కరీం, నీరుడి శేఖర్, సాయి, సమీర్, శ్రీశైలం, సుమన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కులకు భంగం కల్గించిన

# కండక్టర్ పై చర్యలు తీసుకోవాలి

### - వి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు ధరణికోట నరసింహ

### - సామాజిక కార్యకర్త కొడారి వెంకటేశం



భువనగిరి, మేజర్‌న్యూస్ : వికలాంగుల హక్కుల చట్టం-2016కు భంగం కల్గించిన తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ఉద్యోగి టి.ఎస్ ఆర్టీసీ బస్ కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పి ఎస్) అధ్యక్షుడు ధరణికోట నర్సింహ, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. గురువారం భువనగిరిలో మీడియాతో మాట్లాడుతూ జి.రేణుక అనే వికలాంగురాలు, తన చంటి పిల్లాడితో భువనగిరి నుండి ఉప్పల్ వెళ్ళడానికి జనగాం డిపోకు చెందిన ఆర్టీసీ బస్ నెంబర్ టిఎస్ సి 7 6864 ఎక్స్ ప్రెస్ బస్‌ను గురువారం ఉదయం 7. 15 నిమిషాలకు భువనగిరిలో ఎక్కి ఉప్పల్ వెళుతూ బస్‌లో వికలాంగులకు కేటాయించిన సీట్లలో కూర్చో వడానికి ప్రయత్నం చేసింది.కానీ అప్పటికే ఆ సీట్లో ఇతరులు కూర్చు న్నారు. రేణుక బస్ కండక్టర్‌తో చెప్పి వికలాంగులకు కేటాయించిన సీట్లలో కూర్చోవడానికి ప్రయత్నం చేసింది. కానీ కండక్టర్ ఎలాంటి స్పం దన లేకుండా, వికలాంగురాలైన రేణుకకు సహకరించకుండా, ఆమెను అసభ్య పదజాలంతో దూషించి, సీటు ఉన్న బస్‌లో రావాలని, వికలాంగు లకు కేటాయించిన సీట్లలో ఎవరైనా కూర్చోవచ్చు అని, బస్‌లో రాసినంత మాత్రాన అది అమలు జరగదని, వెటకారంగా మాట్లాడుతూ వికలాం గురాలైన రేణుక ఆత్మాభిమానం దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధరణికోట నర్సింహ, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ లు డిమాండ్ చేశారు. జనగాం జిల్లా తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ డిపో మేనేజర్,వరంగల్ రీజినల్ మేనేజర్ లు వెంటనే స్పందించి,కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని లేనిచో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# యువత మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలి

### రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో యువత చెడు అలవాట్లకు పాటుపడద్దని ప్రజలను చైతన్యం పరుస్తూ సమావేశం పెట్టడం జరిగినది. ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు దూరంగా ఉంటూ గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. హాలియా మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి సందర్శించి మాట్లాడుతూ గ్రామాల్లో యువత చెడు వ్యసనాలు అలవాటు పడకుండా గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ గ్రామ అభివృధి నేర నియంత్రణకు తోడ్పడాలని అన్నారు.మిషన్ పరివర్తన్ కార్యక్రమం ద్వారా మాదకద్రవాలకు అలవాటు పడిన వారిని టెస్టుల ద్వారా గుర్తించి జిల్లా పోలీస్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో పరివర్తన తీసుకురావడం జరిగిందని తెలిపారు.అలాగే విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా ప్రజలు మెరుగైన సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. ప్రజలకు మరియు పోలీసులకు మధ్య సత్స%శీ%బంధాలు ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ సాధ్యం అవుతుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.గ్రామాల్లో కి కొత్తగా వచ్చే అనుమానుమనితుల యొక్క సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు విలేజ్ పోలీస్ అధికారికి అందించడం ద్వారా గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో ఏ యొక్క సమస్య ఉన్న విపిఓ కి తెలియజేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు సత్వరమే తీర్చడానికి కృషి చేయడం జరుగుతుందనీ అన్నారు. గ్రామాల్లో సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా గాని మీసేజ్‌ల ద్వారా గాని మీ యొక్క సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితులలో ఎవరికి సమాచారం అందించకూడదని అన్నారు. ఎవరైనా గ్రామంలో గాంజా ఇతర మాదకద్రవ్యాలు క్రయ విక్రయాలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడుతా యన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా,రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు ప్రమాదాలకు గల కారణాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రమాదాల జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, హాలియా సిఐ జనార్ధన్ గౌడ్,ఎస్ఐ సతీష్ రెడ్డి,వీపీఓ సరిత,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# బడిఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాల్లోనే చేరాలి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః బడిఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాల్లలో చేరాలని మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్ కోరారు. గురువారం మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్ర మమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వమే ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, రాగి జావా వంటి సదుపాయాలు కల్పిస్తుందన్నారు. క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల్లలో లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో ఉపాధ్యాయులతో కలసి ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సైదులు, ఉపాధ్యాయులు రవి, శ్రీను, నాగయ్య, సైదిరెడ్డి, పుష్పలత, విజయలక్ష్మీ, రేణుక,సిఆర్‌పి అశోక్‌కుమార్, గిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### శాసనమండలి చైర్మన్ గుత్తా



చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని గురువారం ఉరుమడ్ల గ్రామానికి చెందిన జనపాల రామ నరసయ్య అనారోగ్యంతో గురై ఇటీవల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందినందున సీఎంఆర్ఎఫ్ పథకం కింద అతనికి మంజూరైన ఇరవై ఎనిమిది వేల చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, జనపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రజా పాలన ద్వారా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత పదేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందని ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకంలో అవినీతి చోటుచేసుకుందని నిజమైన అర్హులకు సంక్షేమ ఫలాలు అందకుండా పార్టీ నాయకులకే అవి అందాయని విమర్శిం చారు. ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షే మ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తహసిల్దార్ కృష్ణ నాయక్, సాగర్ల నరేష్, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, గుడిపాటి లక్ష్మీనరసింహ, చిన్న మల్లయ్య యాదవ్, సత్తయ్య పాల్గొన్నారు.

# వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః వాసవి,వనితా క్లబ్‌ల వారి ఆధ్వర్యంలో స్థానిక చలివేంద్రం వద్ద పలువురి దాతల సహాయ సహకారాలతో కూల్‌వాటర్, మజ్జిగ, పులిహోర,పెరుగున్నంను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాళ్లూరి వెంకటేశ్వర్లు, తాళ్లూరి లక్ష్మీనారాయణ, శ్రీదేవి, మోహన్‌చందన్, మనిచందన్, పొలిశెట్టి ఈశ్వరయ్య, నిర్మల, గరిణె జ్యోతి,వాసు, మిరియాల ప్రసాద్,రాచకొండ శ్రీనివాసరావు,కొత్త లక్ష్మణ్, గెల్లి లక్ష్మీనరసింహారావు, ఐతా కృష్ణసుమంత్,గరిణె వాసు,చెరుకు రాము, గరిణె జ్యోతి, చెరుకు కవిత, జూలూరు అశోక్, తాళ్లూరి శ్రీనివాస్, కట్టమూరు మధు, ఊటుకూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు, గుంటూరు శ్రీనివాస్, గుండా సత్యనారాయణ, అనిల్, సాయిశ్రీనివాస పాల్గొన్నారు.

